

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపలలో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

దరఖాస్తులు 300.. అర్హులు 40 మందే!

- తప్పుల తడకగా రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితా
- కార్యదర్శిని నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు

నర్సింహులపేట, జనవరి 19 : కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రేషన్‌కార్డుల జాబితా ప్రజలను గందరగోళంలో పడేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డునే ప్రామాణికం చేయడంతో కులగణనలో ప్రతిఒక్కరూ కొత్త రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు కోసం పేర్లను నమోదు చేయించుకున్నారు. సర్వేలో రాయించుకున్న వారి పేర్లు జాబితాలో రాకపోగా, అనర్హులకు పేర్లు ఉండడంతో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ఆదివారం గ్రామ కార్యదర్శి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాలో వచ్చిన పేర్లను చదివి వినిపించారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉండడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కులగణన సమయంలో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వాళ్లు కూడా గ్రామానికి వచ్చి తమకు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు కావాలని సర్వేలో నమోదు చేయించుకున్నారు. గ్రామం నుంచి 300 నుంచి 400 మంది రేషన్ కార్డుల కోసం సర్వేలో నమోదు చేసుకోగా, కేవలం 40 మంది పేర్లు మాత్రమే రావడమేంటని కార్యదర్శిని ప్రశ్నించారు. జాబితాలో అర్హుల పేర్లు లేకుండా, తాత్కాలికంగా నివాసముంటున్న వివిధ రాష్ట్రాలకు చెందిన వారి పేర్లు, అనర్హుల పేర్లు రావడంతో గొడవలు మొదలయ్యాయి. లిస్టులో పేర్లు లేని వారంతా గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి తమ పేర్లు ఎలా తొలగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ పేర్లు అర్హుల జాబితాలో చేర్చకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు.

లిస్టులో నా పేరు లేదు

కులగణన సమయంలో అధికారులు మా ఇంటికి వచ్చారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న. మా ఇంటికి రెండు ప్రజాపాలన స్టిక్కర్లు పెట్టారు. తీరా ఇప్పుడు చూస్తే నాపేరు లిస్టులో లేదు. అధికారుల తప్పిదం వల్ల నాకు రేషన్ కార్డు లేకుండాపోయింది. మరోసారి రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోమంటున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి. తప్పులు చేసిన అధికారులపై చర్య తీసుకోవాలి.

- కమటం వెంకన్న, వంతడపల, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు

ఉద్యోగస్థుల పేర్లున్నాయి

మా గ్రామంలో రేషన్‌కార్డు కోసం 300 మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో మాత్రం 40 పేర్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కార్డు ఉన్నవారు, ఉద్యోగం ఉన్నవారి పేర్లు ఉన్నాయి. వ్యవసాయం ఉన్న వారి పేర్లు ఆత్మీయ భరోసాలో చేర్చారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా అందించే విధంగా చూడాలి.

- వెలిశాల యాకయ్య, వంతడపల

'స్థానిక' ఎన్నికలపై గందరగోళం

- బీసీల రిజర్వేషన్లపై సందిగ్ధం
- ఇప్పటికీ కొలిక్కిరాని కులగణన
- అందని డెడికేటేడ్ కమిషన్ నివేదిక
- 50 శాతం కోటా దాటాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాల్సిందే
- అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని నిర్ణయించిన రాష్ట్ర సర్కారు
- వెరసి ఎన్నికలు మరికొంత కాలం ఆలస్యమయ్యే అవకాశం

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై గందరగోళం నెలకొన్నది. జనవరి చివరి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరి 15లోగా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అడుగు ముందుకుపడటం లేదు. జనవరి నెల మూడో వారం పూర్తికావస్తున్నా దానిపై స్పష్టత రావడం లేదు. రాష్ట్రంలో వివిధ కులాల జనాభా, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకునేందుకు చేపట్టిన కులగణన సర్వేకు మంత్రివర్గ ఆమోదం లభించలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు లక్ష్యంగా నియమించిన డెడికెటేడ్ కమిషన్ నివేదిక అందలేదు. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితులు కనిపించడం లేదు.

ఏడాదైనా సందిగ్ధమే..

సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది కావస్తున్నది. అయినప్పటికీ ఎన్నికల నిర్వహణపై ఏర్పడిన సందిగ్ధం తొలగడం లేదు. క్షేత్రస్థాయి నాయకత్వం నుంచి ఒత్తిడి పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు త్వరలోనే ఎన్నికలంటూ తరచూ ఊదరగొడుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 42 శాతం బీసీ కోటా కేటాయింపు, కులగణన సర్వేకు చట్టబద్ధతపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరోవైపు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నదని అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్తే ఎదురుదెబ్బ తగలడం ఖాయమని లోలోన దిగులు పడుతున్నారు. దీంతో ఈ నెల 26 నుంచి రైతుభరోసా, రైతు కూలీలకు నగదు చెల్లింపు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్‌కార్డుల పంపిణీని పూర్తి చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలోనే క్యాడర్ నీరుగారిపోకుండా ఉండేందుకే త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ఊదరగొడుతున్నట్టు తెలుస్తున్నది.

చట్టపరమైన చిక్కుముడులెన్నో..

రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా ఎన్నికలకు చట్టపరమైన చిక్కుముడులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్రం అనుమతి లేకుండానే చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేయడం ద్వారా న్యాయపరమైన సమస్యలు ఎదురుకానున్నాయి. గతంలో బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన కోర్టుల్లో నిలబడలేదు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేస్తే దానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే సర్కారుకు చుక్కెదురయ్యే అవకాశాలు ఉంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. గతంలో వివిధ రాష్ట్రాల్లో ఎదురైన పరిస్థితులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను వారు ఉదహరిస్తున్నారు.

42 శాతం కోటా తేల్చడం కష్టమే..

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇందుకోసం బీసీ కమిషన్ ఏర్పాటుతో పాటు కులగణన చేపడుతున్నామని చెప్పింది. అయితే బీసీ కమిషన్‌కు రిజర్వేషన్లు ప్రతిపాదించే అధికారం లేదని బీసీ సంఘాలు, న్యాయకోవిదుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వం నవంబర్ 4న డెడికేటేడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివరాలు సేకరించింది. కానీ, ఇప్పటివరకు ప్రభుత్వానికి నివేదిక అందించలేదు. అయితే ఈ కమిషన్ 42 శాతం ఇవ్వాలని ప్రతిపాదించినా ఆచరణ సాధ్యంకాదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే స్థానిక ఎన్నికల్లో 50 శాతం కోటా దాటితే కోర్టుల్లో చెల్లుబాటు కాదని పేర్కొంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ట్రిపుల్ టెస్ట్ పాసయ్యే అవకాశం ఎంత మాత్రం లేదంటున్నారు.

ఆలస్యం అనివార్యం..

ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొనడం, మరోవైపు చట్టపరమైన చిక్కులు కొలిక్కివచ్చే అవకాశాలు లేకపోడంతో ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు వారాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ఎలక్షన్ కమిషన్ అధికారులు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఇందుకు సంసిద్ధత తెలపడం లేదు. ఎందుకంటే పథకాల ఫలాలు అందకపోవడం, చట్టపరమైన ఇబ్బందుల నేపథ్యంలో కక్కలేని, మింగలేని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. ఈ వ్యవహారాలన్నీ కొలిక్కి వచ్చిన మీదటే స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సుమారు మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం లేకపోలేదు.

రాజ్యాంగ సవరణ తప్పనిసరి..

ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం కోటాకు మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరని న్యాయకోవిదులు చెబుతున్నారు. మరి కేంద్రం అందుకు అనుమతిస్తుందా? అనే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఒక రాష్ట్రానికి అనుమతి ఇస్తే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఇదే డిమాండ్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో చట్ట సవరణకు అంగీకరించే పరిస్థితులు ఎంత మాత్రం కనిపించడం లేదు. ఒకవేళ బీసీ రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలకు వెళ్తే ఆయా వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు బీసీ వర్గానికి చెందిన మంత్రులు సైతం ఇందుకు ఒప్పుకొనే అవకాశాలు కపిపించడం లేదు.

దైవ దర్శనానికి వెళ్తున్న వాహనం బోల్తా

- డీసీఎంలో 80 మంది ప్రయాణం ఒకరి మృతి.. 40 మందికి గాయాలు
- రిమ్స్, ఉట్నూర్ దవాఖానల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

మాల్కుగూడ మూలమలుపు వద్ద బోల్తాపడ్డ డీసీఎం వాహనం

నార్నూర్/ఇంద్రవెల్లి/ఎదులాపురం, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సూర్యగూడకు చెందిన ఆదివాసులు 80 మంది వరకు మహారాష్ట్రలోని జంగుబాయి దర్శనానికి ఆదివారం డీసీఎం వాహనంలో బయలుదేరారు. నార్నూర్ మండలంలోని మాల్కుగూడ మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొమ్మిది అంబులెన్స్‌లు, ప్రైవేటు వాహనాల్లో నార్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. 15 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అందులోనుంచి కొందరి పరిస్థితి మరింత విషయమంగా ఉండడంతో రిమ్స్‌కు తీసుకెళ్లారు. రిమ్స్‌లో కుమ్ర మల్కు, కుమ్మర రాంబాయి, మేస్రం నాని, కుమ్రం భీంరావు, జంగుబాయిలు చికిత్స పొందుతున్నారు. ఇందులో కుమ్ర మల్కు(61) తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.

చద్మల్‌తండాలో నకిలీ నోట్ల కలకలం



గాంధారి, జనవరి 19: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 నోట్లు కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, విరాళాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు. రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. కాగా ఇందులో ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

తిరుమల శ్రీవారికి రూ.6 కోట్ల విరాళం

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానానికి చెన్నైకి చెందిన భక్తుడు భూరి విరాళం ఇచ్చారు. చెన్నైకి చెందిన భక్తుడు వర్ధమాన్ జైన్ రూ.6 కోట్ల చెక్కులను అందజేశారు. ఎస్వీసీకి రూ.5 కోట్లు, ఎస్వీగో సంరక్షణ ట్రస్టుకు రూ.కోటి విరాళం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు చెక్కులను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి దాత వర్ధమాన్ జైన్ అందజేశారు.

ఫ్లాట్ల అమ్మకం పేరుతో భారీ మోసం

- డబ్బు దండుకుని రిజిస్ట్రేషన్ చేయని యూఆర్‌పీఎల్
- బాధితుల ఫిర్యాదుతో 9 మంది డైరెక్టర్లపై కేసు నమోదు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో యూనివర్సల్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (యూఆర్‌పీఎల్) సంస్థ భారీ మోసానికి తెగబడింది. రెసిడెన్షియల్ ఫ్లాట్లు విక్రయిస్తాంటూ దాదాపు 300 మంది నుంచి రూ.225 కోట్లు దండుకుని నమ్మక ద్రోహానికి పాల్పడింది. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం కేసు నమోదు చేసింది. యూఆర్‌పీఎల్‌తోపాటు ఆ సంస్థ డైరెక్టర్లు వినోద్ షానే, మహబీర్ అగర్వాల్, యశ్వంత్ అగర్వాల్, పవన్‌కుమార్ అగర్వాల్, అరుణ్‌కుమార్ సురేఖ, సీనియర్ మేనేజ్‌మెంట్ సభ్యులు చౌజర్ల గోపాల్‌రెడ్డి, కుమార్ మదస, యశ్వంత్, బాలకాంత్ తదితరులను నిందితులుగా చేర్చి దర్యాప్తు చేపట్టింది. యూఆర్‌పీఎల్ నుంచి రెసిడెన్షియనల్ ఫ్లాట్స్ కొనుగోలు చేశామని, దాదాపు పదేండ్ల క్రితమే డబ్బు చెల్లించినప్పటికీ ఆ సంస్థ నిర్వాహకులు ఇంకా రిజిస్ట్రేషన్లు చేయకుండా తమను క్షోభ పెడుతున్నారని, తాము చెల్లించిన డబ్బంతా దుర్వినియోగం చేసి మోసానికి పాల్పడ్డారని బాధితులు వాపోయారు. రిజిస్ట్రేషన్లు లేకపోవడంతో టాప్ అప్ లోన్లు తీసుకోలేకపోతున్నామని, ఆ ఫ్లాట్లను ఇతరులకు విక్రయించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై యూఆర్‌పీఎల్ డైరెక్టర్లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందని తెలిపారు.

సీఐఎస్ఆర్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఏపీ సీఎం చంద్రబాబు తదితరులు

జాతీయ పోలీస్ అకాడమీలో సీఐఎస్ఆర్

వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన అమిత్‌షా

విజయవాడ, జనవరి 19: హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో కాంపోజిట్ ఇండోర్ షూటింగ్ రేంజ్ (సీఐఎస్ఆర్) ఏర్పాటుకు పునాదిరాయి పడింది. ఆదివారం విజయవాడలో ఎన్‌డీఆర్‌ఎఫ్ 20వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా.. సీఐఎస్ఆర్ నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. జాతీయ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్, ఇతర సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోలీస్ అధికారుల్లో ఫైరింగ్ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అత్యాధునిక వసతులు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న సీఐఎస్ఆర్ ఐపీఎస్ ప్రొబేషనర్ల శిక్షణలో కీలక పాత్ర పోషించనున్నది.

వరంగల్‌లోని కాళోజీ కళా క్షేత్రం

కళ తప్పిన కాళోజీ కళా క్షేత్రం

- రెండు నెలల క్రితం ప్రారంభించిన సీఎం రేవంత్
- ఆ ఒక్కరోజు తప్ప ఏనాడూ తెరుచుకోని తలుపులు
- ఒక్క కార్యక్రమమూ నిర్వహించని పరిస్థితి
- రాష్ట్రంలోనే అతిపెద్ద కళాకేంద్రం మూత
- కవులు, కళాకారుల తీవ్ర అసంతృప్తి
- 85.10 కోట్లతో కేసీఆర్ సర్కారు నిర్మాణం

వరంగల్, జనవరి 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : చారిత్రక వరంగల్ నగరాన్ని సాంస్కృతిక, సాహిత్య, నాటక రంగాల కార్యక్రమాలకు కేంద్రంగా నిలిపేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం పడావుగా ఉంటున్నది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబర్ 19న ఈ కళాక్షేత్రాన్ని ప్రారంభించారు. ఆ రోజు ప్రారంభోత్సవం కోసం తీసిన తలుపులను కార్యక్రమం ముగియగానే మూసివేశారు. రెండు నెలలవుతున్నా ఇప్పటికీ మళ్లీ తెరువలేదు. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో కళాక్షేత్రం నిర్మాణం పూర్తయ్యింది. కుడా పరిధిలోనే ఈ కళాక్షేత్రం నిర్వహణ ఉన్నది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి నుంచి ఈ కళాక్షేత్రంలో ఇప్పటివరకు ఒక్క కార్యక్రమం కూడా జరగలేదు. వరంగల్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని వారు ఇక్కడ సాహిత్య, సాంస్కృతిక, నాటక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఆసక్తి చూపుతారు. కార్యక్రమాల కోసం దీన్ని కేటాయించాలని కుడా అధికారులను కోరుతున్నా, వారెవరూ పట్టించుకోవడంలేదు. ఇందులో ఏ కార్యక్రమాలను నిర్వహించాలనేది స్పష్టతలేదు. రోజువారీగా ఎంత మొత్తం చెల్లించాలనేది ఖరారు కాలేదు. కారణాలు ఏమైనా కళాక్షేత్రం నిర్మించిన స్ఫూర్తి నెరవేరకపోవడంపై వరంగల్‌లోని కవులు, కళాకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. వరంగల్ నగరానికి ఉన్న ప్రతిష్టను పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కళాక్షేత్రాన్ని కనీసం వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాళోజీ శతజయంతి వేడుకల సందర్భంగా..

ప్రజాకవి కాళోజీ నారాయణరావు శతజయంతి ఉత్సవాలు 2014 సెప్టెంబర్ 9న మొదలయ్యాయి. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిన అప్పటి సీఎం కేసీఆర్ అదే రోజు కాళోజీ కళాక్షేత్రం భవన నిర్మాణం కోసం భూమి పూజచేశారు. కేసీఆర్ ప్రభుత్వం 4.25 ఎకరాల్లో విభిన్న శైలిలో భవనాన్ని నిర్మించింది. 1.39 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నాలుగు అంతస్తులతో భవనాన్ని నిర్మించారు. 1,500 సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం, మరో మీటింగ్ హాల్, డైనింగ్ హాల్స్, వీఐపీ సూట్స్ అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు మేకప్ గదులు, ఆర్ట్ గ్యాలరీ, దీన్ని కూర్చుని చూడటానికి వీలుగా ఫ్రీ ఫంక్షన్ లాబీని ఏర్పాటు చేశారు. నాలుగు హైకెపాసిటీ లిఫ్టులను బిగించారు. 85.10 కోట్లతో భవన నిర్మాణం పూర్తయ్యింది.

హిట్ అండ్ రన్‌లో మరణిస్తే 2 లక్షలు

- గాయపడితే రూ.50 వేల పరిహారం
- పథకంపై కొరవడిన ప్రభుత్వ అధికారుల ప్రచారం
- రోడ్డు ప్రమాద బాధితులకు అందని ఆర్థిక భరోసా
- కేంద్రప్రభుత్వ చట్టంలో పేర్కొన్న కీలకాంశాలు

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదంలో గాయపడినా, మరణించినా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'హిట్ అండ్ రన్' పథకంపై జనంలో అవగాహన కొరవడింది. 2022లో అమల్లోకి వచ్చిన ఈ పథకం గురించి బాధితులకు తెలియకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని ఏదైనా గుర్తుతెలియని వాహనాలు ఢీకొట్టి వెళ్లిపోతే, ప్రమాదంలో గాయపడ్డా, చనిపోయినా 'హిట్ అండ్ రన్' చట్టం కింద కేసు నమోదవుతుంది. గాయపడితే ఆ వ్యక్తికి రూ.50వేలు, మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబానికి రూ.2 లక్షలు కేంద్రం ఆర్థిక సాయం అందిస్తుంది.

సాయం ఎలా పొందాలి?

'హిట్ అండ్ రన్' పరిహారం పొందాలంటే 2 రకాల దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. బాధితులు ఫారం(1) ద్వారా ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరిగింది? ఏ విధమైన గాయాలయ్యాయి? చికిత్స వివరాలతో దరఖాస్తు ఫారం నింపాలి. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు జతచేయాలి. ప్రమాదంలో బాధితులు చనిపోతే మృతుల కుటుంబ సభ్యులు తమ బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ జత చేయాలి. దవాఖానలో సొంత నగదుతో చికిత్స పొంది, ఆ తర్వాత రీఫండ్ పొందేందుకు ఫారం(4) ద్వారా దరఖాస్తు తీసుకోవాలి. చికిత్స పొందిన దవాఖాన, ఖర్చు రసీదులు, ఎఫ్ఐఆర్ కాపీ, మృతి చెందితే పోస్టుమార్టం రిపోర్ట్, డెత్ సర్టిఫికేట్ జత చేసి రెవెన్యూ, పోలీసు అధికారులకు సమర్పించాలి. అధికారులు విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక పంపిస్తారు. అధికారులు తుదివిచారణ జరిపి 15 రోజుల్లో బాధితుల ఖాతాలో నగదును జమ చేస్తారు.

అవగాహన లేక.. సాయం అందక

'హిట్ అండ్ రన్ ' స్కీమ్ అమలు పోలీస్, రెవెన్యూ అధికారులపై ఆధారపడి ఉంటుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోతే, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేస్తారు. ప్రమాదానికి గురైన వ్యక్తి మరణిస్తే ఆర్డీవోకు ఎఫ్ఐఆర్ కాపీ, పూర్తి సమాచారంతో రిపోర్టు అందించాలి. ఆర్డీవో విచారణ చేసి ప్రమాదంలో గాయపడిన లేదా మృతి చెందిన వ్యక్తుల వివరాలను పరిశీలించి, నివేదికను కలెక్టర్‌కు సమర్పించాలి. ఆ నివేదికను కలెక్టర్ పరిశీలించి, బాధితులు చనిపోతే రూ.2లక్షలు, గాయాలపాలైతే రూ.50వేలు సాయం అందజేయాలి. కానీ పథకం ప్రారంభించి మూడేండ్లు కావొస్తున్నా ప్రజలకు అవగాహన కల్పించడంలో పోలీసు, రెవెన్యూ అధికారులు చొరవ చూపడం లేదని పలు ప్రమాద కేసుల్లో స్పష్టమవుతున్నది. చాలామంది అధికారులకు కూడా పథకం గురించి తెలియకపోవడంతో బాధితులకు సాయం అందడంలేదు.

WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES
మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
మిరజ్ సినిమాస్ - చందానగర్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ATRIUM మాల్ -గచ్చిబౌలి
లూలూ మాల్ - కూకట్‌పల్లి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
CCPL - మల్కాజ్‌గిరి
ప్లాటినమ్ - అమీర్‌పేట్
PVR గలేరియా - పంజాగుట్ట
అశోక ఎ/సి - వై.జంక్షన్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
యస్ఎల్టి - గచ్చిబౌలి
PVR పివిఆర్ - మూసారంబాగ్
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
ఎఎంఆర్ - మౌలాలి
టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్‌యస్2 - వరంగల్
పివిఆర్ వేణు - నిజామాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మంచిర్యాల
కెపియస్ (అదిత్య) - ఖమ్మం 11.00AM
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
కమల 70 ఎ/సి - బైంసా
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
శాంతి 70 ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
రంగ ఎ/సి - కోదాడ
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి
హిందీ వెర్షన్
మంత్రామాల్ - అత్తాపూర్
ఎం.పి.మాల్ - కాచిగూడ
సుధ - శాలిబండ
ఐనాక్స్ - బంజారాహిల్స్
సత్వనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ
MYTHRI MOVIE DISTRIBUTORS LLP